నమస్తే తెలంగాణ
సంగారెడ్డి
15 | హైదరాబాద్, శుక్రవారం 22 మార్చి 2024 | SANGAREDDY

## ఘనంగా ఐఐటీహెచ్ వ్యవస్థాపక దినోత్సవం

మాట్లాడుతున్న డైరెక్టర్ బీఎస్ మూర్తి

సంగారెడ్డి, మార్చి 21(నమస్తే తెలంగాణ) : సంగారెడ్డి జిల్లా కంది లోని ఐఐటీ హైదరాబాద్‌లో గురువారం ఐఐటీహెచ్ 16వ వ్యవస్థాపక దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఐటీ డైరెక్టర్ బీఎస్ మూర్తి, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కార్యదర్శి ప్రొఫెసర్ అభయ్ కరాం డీకర్, ఐఐటీహెచ్ పాలకవర్గ చైర్మన్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఐఐటీ డీన్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఐఐటీహెచ్ ఉన్నతికి కృషి చేసిన 182 మంది ప్రొఫెసర్లు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు అకడమిక్, రీసెర్చ్ ఎక్స్‌లెన్స్ అవార్డులను ఐఐటీహెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐఐటీహెచ్ 15 ఏండ్లుగా ఉన్నత సాంకే తిక విద్యాసంస్థగా ఎదిగేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రొఫెసర్లు భరత్‌భూషణ్ పాణిగ్రాహి, కంచన్, రంజిత్ రామదురై, మధురిక ఖండేల్‌వాల్, చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

## పిచ్చికుక్కల దాడి.. 15 మందికి గాయాలు

సదాశివపేట, మార్చి 21: పట్ట ణంలో పిచ్చికుక్కల బెడద ఎక్కు వవుతున్నది. కుక్కలు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తు న్నాయి. గురువారం పట్టణంలోని రహమత్‌నగర్, ఫయాజ్‌నగర్ కాలనీలో చిన్నారులు, మహిళలపై పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరి చాయి. పిచ్చి కుక్కలు చేసిన దాడిలో 15 మందికి తీవ్ర గాయా లయ్యాయి. క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు.


దవాఖాన వద్ద కుక్కకాటు బాధితులు

## డంప్‌యార్డులో చెత్త తొలిగింపు

పటాన్‌చెరు, మార్చి 21: 'చె'త్తశుద్ధేదీ..? శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో గురు వారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పటాన్‌చెరు మండలంలోని మేజర్ పంచాయతీల్లో సేకరి స్తున్న తడి, పొడి చెత్తను డంప్ యార్డుల్లో తగులబెడుతున్నారని వచ్చిన కథ నంపై మండల పంచాయతీ అధికారి హరిశం కర్‌గౌడ్ స్పందించి పంచాయతీలకు ఆదేశాలు ఇచ్చారు. ఆయన ఆదేశాల మేరకు గురు వారం ఇస్నాపూర్ డంప్‌యార్డులో కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో చెత్తను జేసీ బీలు, ట్రాక్టర్లు ఉపయోగించి ఎత్తివేశారు. చెత్తను కాల్చవద్దని పారిశుధ్య సిబ్బందికి ఆదే శించారు. డంప్‌యార్డును శుభ్రంగా తయారు చేశారు. ఈ సందర్భంగా ఎంపీవో హరిశంక ర్‌గౌడ్ మాట్లాడుతూ.. చెత్తను తగులబెట్టరా దని పంచాయతీలకు ఆదేశాలు ఇచ్చామ న్నారు. పంచాయతీలు తమ వద్ద ఉన్న చెత్తతో సేంద్రియ ఎరువులను తయారు చేసు కోవాలని సూచించినట్లు తెలిపారు. మేజర్ పంచాయతీల్లో ఉత్పత్తి అవుతున్న చెత్తను పునర్వినియోగం చేయడంపై చర్చించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పక్కా ప్రణాళికతో గ్రామాలను చెత్త రహితంగా తయారు చేస్తామని మండల పంచాయతీ అధికారి హరిశంకర్‌గౌడ్ తెలిపారు.

గురువారం ఇస్నాపూర్ పంచాయతీలో జేసీబీతో చెత్తను శుభ్రం చేస్తున్న దృశ్యం

# జహీరాబాద్ బిడ్డను.. ఆశీర్వదించండి

## బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్

- భారీ మెజార్టీతో గెలిపించి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కానుకగా ఇవ్వాలి
- బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు


ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి గాలి అనిల్ కుమార్

ఝరాసంగం, మార్చి 21: తాను జహీరా బాద్ బిడ్డనని, తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే కష్టసుఖాల్లో తోడుంటానని, ఈ ప్రాంత అభివృద్ధికి కృషిచేస్తానని బీఆర్ఎస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ అన్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకు మార్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరో త్తంతో కలిసి గురువారం ఝరాసంగంలోని వాసవి కల్యాణ మండపంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయనకు మండల నాయకులు ఘన స్వాగతం పలి కారు. అనంతరం ఎమ్మెల్యే మాణిక్‌రావు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలను అనిల్‌కు మార్‌ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ... కాంగ్రెస్ నిజస్వరూపం ప్రజలకు తెలిసిపో యిందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమష్టిగా రాత్రింబవళ్లు కష్టపడి తనకు ఎలా విజయాన్ని అందించారో, అలాగే ఎంపీ ఎన్నికల్లోనూ గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా అందించాలన్నారు. తెలంగాణ ఉద్యమకా రుడు, రైతుబిడ్డ గాలి అనిల్‌కుమార్‌తో జహీరా బాద్ స్థానంలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ ధీమా వ్యక్తం చేశారు. అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మాట్లాడుతూ... మతం, కులం పేరుతో ప్రజలను మోసం చేసేందుకు కొన్ని పార్టీలు చూస్తున్నాయని, బీఆర్ఎస్ అన్ని మతాలను, కులాలను సమానంగా ఆదరిస్తుం దని తెలిపారు. సమావేశం అనంతరం ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సమావేశంలో మండల అధ్యక్షుడు వెంకటేశం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొగ్గుల సంగ మేశ్, నర్సింహగౌడ్, జగదీశ్, హఫీజ్, అజీమ్, నరేశ్, రాజు, ప్రభు పటేల్, నర్సింహులు, వెంకట్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

కేతకీలో ప్రత్యేక పూజలు చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్

## భక్తిశ్రద్ధలతో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

అల్లాదుర్గం, మార్చి 21: అల్లాదు ర్గంలోని వేంకటేశ్వరాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్స వాలు ఘనంగా కొనసాగుతు న్నాయి.ఉత్సవాల్లో రెండో రోజైన గురువారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శుక్ర వారం కార్యక్రమానికి గురువానంద పీఠాధీశ్వరులు మాధవానంద సర స్వతి స్వామి రానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురు వారం మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జహీరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ఉత్స వాల్లో పాల్గొన్నారు. వీరితో వేదపం డితుడు ప్రవీణ్‌శర్మ ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనిల్‌కుమా ర్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు సభ్యుడు కాశీనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, ఎంపీటీసీ దశరథ్, మాజీ సర్పంచ్ అంజియాదవ్, బీఆర్ఎస్ నాయ కులు పవన్, సూర్యకుమార్, శివరాం రాథోడ్ పాల్గొన్నారు.

# నిఘా బృందాలు పక్కాగా విధులు నిర్వహించాలి

- సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి
- సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా : సీపీ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ మను చౌదరి

సిద్దిపేట అర్బన్, మార్చి 21: ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరగకుండా నిఘా బృందాలు పకడ్బందీగా విధులు నిర్వహించా లని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికా రులను ఆదేశించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వ హణలో భాగంగా గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరి ఆధ్వర్యంలో జిల్లాలోని ఎఫ్ఎస్‌టీ, ఎస్ ఎస్‌టీ, ఎంసీసీ, ఎక్స్‌పెండీచర్ అబ్జర్వేషన్ బృం దాలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం, రాష్ట్ర అధికారులు జిల్లా స్థాయిలో నిఘా బృందాల పనితీరుపై ప్రత్యేక ఫోకస్ పెట్టి నట్లు చెప్పారు. ప్రభుత్వ, పబ్లిక్, ప్రైవేట్ స్థలాల్లో ఏర్పాటు చేసిన అన్నిరకాల ప్రచార హోర్డింగులు, ఫ్లెక్సీలు, పోస్టర్‌లు, వాల్‌పేప ర్లను పూర్తిస్థాయిలో తొలిగించాలన్నారు. ఎన్ని కల నిబంధనల మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే వాటికి సరైన పత్రాలు చూపించకపోతే సీజ్ చేయాలన్నారు. సీ-విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులు 100 నిమి షాల్లో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాల న్నారు. అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను ఎక్స్‌పెం డీచర్ మానిటరింగ్ టీమ్ ఎన్నికల సంఘం నిర్ణయించిన రేట్ ఛార్జ్ ప్రకారం లెక్కించాల న్నారు. ఈ సందర్భంగా సీపీ అనురాధ మాట్లా డుతూ.. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో 8 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహన తనిఖీలు నిరంతరాయంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ విధులు నిర్వహించే అధికా రులు, సిబ్బంది ఎలాంటి అలసత్వం వహించ వద్దన్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ఎన్నికల సభలకు, సమా వేశాలకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 వరకు మాత్రమే అనుమతి ఉందన్నారు. మత పరమైన ప్రార్థనా మందిరాల వద్ద, స్థలాల వద్ద ఎలాంటి పార్టీ ప్రచారాలు నిర్వహించకూడ దని,వీటిపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. కార్య క్రమంలో జిల్లా అదనపు కలెక్టర్, దుబ్బాక ఏఆ ర్‌ఓ గరిమా అగర్వాల్, అడిషనల్ డీసీపీ మల్లా రెడ్డి, డీఆర్‌ఓ నాగరాజమ్మ, సిద్దిపేట, హుస్నా బాద్ ఏఆర్‌ఓలు, ఏసీపీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యసేవలు అందించాలి

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

కొల్చారం: రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

చిలిపిచెడ్ (కొల్చారం), మార్చి 21: ప్రజా రోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తు న్నదని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. కొల్చారం మండలంలోని రంగంపేట ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బందితో మాట్లాడి రోగులకు అందు తున్న వైద్యసేవలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ దవాఖానల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. వేసవి దృష్ట్యా దవాఖానలో తక్షణ వైద్యసేవలు అందించాల న్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో గర్భిణుల ఆరోగ్య పరి స్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వైద్య సేవలు అందించాలని సూచించారు.

**సంగయ్యపేటతండాలో పోలింగ్ కేంద్రం పరిశీలన**

మండలంలోని సంగాయ్యపేట తండాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, కొల్చారం తహసీల్దార్ గఫీర్‌తో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనం తరం కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలో కొత్తగా ఐదు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, వందశాతం పోలింగ్ జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# చేర్యాల ప్రాంత అభివృద్ధే లక్ష్యం

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- దానంపల్లి చెరువు వద్ద ఎమ్మెల్యే పల్లా ప్రత్యేక పూజలు


దానంపల్లి చెరువు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, మార్చి 21: చేర్యాల ప్రాంత అభి వృద్ధే లక్ష్యమని, పాత నియోజకవర్గం చేర్యా లకు పూర్వవైభవం తీసుకువస్తానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురు వారం మండలంలోని దానంపల్లి, చిట్యాల గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. గతంలో నియోజకవర్గ కేంద్రంగా వెలుగొందిన చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూళిమిట్ట ప్రాంత అభివృద్ధికి ప్రభు త్వంతో కొట్లాడి నిధులు తీసుకువచ్చి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటీవల చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలని అసెంబ్లీలో మాట్లాడిన విషయాన్ని గుర్తుచేశారు. కచ్చితంగా చేర్యాల రెవెన్యూ డివి జన్ అవుతుందన్నారు. అంతకుముందు దానంపల్లి చెరువులోని గోదావరి జలాలకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి పూజలు చేశారు. చిట్యాల గ్రామంలో జరిగిన మిస్సా ప్రార్థనా మందిరం మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్నారు. చిట్యాలలో బీఆర్ఎస్ కార్యకర్త పోలోజు చంద్రమౌళి కుటుంబాన్ని పరామ ర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ముస్త్యాల బాల్న ర్సయ్య అంకుగారి శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జింకల పర్వాతాలుయా దవ్, గదరాజు చందు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొతి దాసు, ఎంపీటీసీ మిట్ట పల్లి సులోచనశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు రామ్మోహన్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ జ్యోతిమహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రాజేశ్‌గౌడ్, చిట్యాల, దానంపల్లి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు శ్రీరాములు, కనకయ్య, మాజీ ప్రజాప్రతిని ధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పరిహారం ఇస్తాం

**ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు**

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 21: మెదక్ నియోజకవర్గంలో అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు గురువారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 20న నిజాంపేట మండలంలో పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలిం చానని, పంట నష్టంపై కలెక్టర్, వ్యవసా యాధికారులతో మాట్లాడానని, ప్రభుత్వా నికి నివేదిక ఇవ్వాలని సూచించినట్లు తెలి పారు. ఎకరానికి రూ.15వేల పరిహారం ఇస్తామని వ్యవసాయశాఖ మంత్రి ప్రకటిం చినట్లు తెలిపారు.

## ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి నిరసన

సిద్దిపేట, మార్చి 21: ప్రేమించి ఒక బిడ్డకు తల్లి అయిన తర్వాత తనను మోసం చేశాడని ఇమాంబాద్‌కు చెందిన అంబిగల్ల స్వాతి న్యాయం చేయాలని ప్రియుడు గొడుగు గణేశ్ ఇంటి ఎదుట ధర్నాకు దిగింది. బాధితురాలి కథనం ప్రకారం.. గణేశ్, స్వాతి చాలాకాలం ప్రేమించుకు న్నారు. ఈ క్రమంలో స్వాతిని శారీరకంగా వాడుకుని గర్భిణీని చేసి తనకు సంబంధం లేదని వదిలేశాడు. బాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి సిద్దిపేట వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసు కోర్టులో ఉండగానే బాధితురాలు స్వాతి బిడ్డకు జన్మ నిచ్చింది. డీఎన్ఏ టెస్టు చేయించడంతో బిడ్డకు గణేశ్ తండ్రి అని నిర్ధారణ అయ్యింది. ఇప్పుడు పెండ్లి చేసుకోమంటే తనను ఇబ్బంది పెడుతున్నారని, తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని ఆమె కోరారు. గురువారం మహిళా సంఘాలు, కుటుంబ సభ్యులతో కలిసి ప్రేమికుడి ఇంటి ఎదుట స్వాతి బైఠాయించారు.

ప్రేమికుడి ఇంటి ఎదుట బైఠాయించిన ప్రియురాలు, కుటుంబ సభ్యులు

## భానుడి ప్రతాపం

రెండు రోజులు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినా గురువారం భానుడు తన ప్రతాపాన్ని చూపాడు. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. సంగారెడ్డి పట్టణంలో భానుడి భగభగల నుంచి తమను తాము రక్షించుకునేందుకు పిల్లలు, పెద్దలు గొడుగులు పట్టుకొని బయటకు వచ్చారు. ఎండ నుంచి ఉపశమనం కోసం చల్లటి పానీయాల సెంటర్లను ఆశ్రయిస్తూ 'నమస్తే తెలంగాణ' కెమెరాకు చిక్కారు.

– 'నమస్తే తెలంగాణ' ఫొటోగ్రాఫర్, సంగారెడ్డి, మార్చి 21

# పెద్దమ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలి

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రేబర్తి పెద్దమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మార్చి 21: పెద్ద మ్మతల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం మద్దూరు మండలం రేబర్తిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి పండుగలో భాగంగా పెద్దమ్మతల్లి-పెద్దిరాజు కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామం సుభిక్షంగా ఉండాలని అన్నికులాల వారు గ్రామ దేవతల ఆలయాలను నిర్మించి, పూజించడం అభినం దనీయమన్నారు. అంతకుముందు ముది రాజ్ సంఘం కుల పెద్దలు ఎమ్మెల్యేకు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మద్దూరు, ధూళిమిట్ట మండల శాఖల అధ్య క్షులు మేక సంతోశ్‌కుమార్, మంద యాద గిరి, వైస్ఎంపీపీ మలిపెద్ది సుమలతామల్లేశం, పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు వంగ భాస్కర్‌రెడ్డి, చొప్పరి వరల క్ష్మీసాగర్, ఊట్ల రవీందర్, రెడ్డిబొల్లు కృష్ణవేణీచంద్రమౌళి, సుందరగిరి ప్రవంతీప రశురాములు, దోమ బాలమణీబాలకృష్ణ, నాయకులు బర్మ రాజమల్లయ్య, నల్ల బాల్‌రెడ్డి, జంగిటి కమలాకర్, బొద్దుల చంద్ర మౌళి, ముదిరాజ్ సంఘం కుల పెద్దలు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మామిండ్ల జ్యోతీకృష్ణ

ఆర్డీవో జయచంద్రారెడ్డి చేతులమీదుగా ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న జ్యోతీకృష్ణ

తూప్రాన్, మార్చి 21: మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ నూతన చైర్‌పర్సన్‌గా 4వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల జ్యోతీకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని గురువారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి ఆమెకు అందజేశారు. తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌ డ్‌పై ఫిబ్రవరి 12న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మార్చి 6న నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో నెగ్గింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 11గంటలకు నూతన చైర్మన్ ఎన్నిక ప్రక్రి యను ప్రత్యేక సమావేశం ద్వారా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ప్రారంభించారు. 11.30 గంటల వరకు ఎమ్మెల్సీ కూర రఘోత్తం సహా 11 మంది కోరం సభ్యులంతా సమావేశా నికి హాజరయ్యారు. ప్రిసైడింగ్ అధికారి ఎన్ని కల నియమావళిని వివరించిన అనంతరం చైర్మన్ పదవికి నామినేషన్లను అనుమతిం చారు. ఎన్నికల నియమావళి ప్రకారం తూప్రాన్ మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ మామిండ్ల జ్యోతీకృష్ణను మున్సిపల్ చైర్‌పర్స న్‌గా 7వ వార్డు కౌన్సిలర్ జిన్న భగవాన్‌రెడ్డి ప్రతిపాదించగా, 16వ వార్డు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణగుప్తా ఆమోదిం చారు. చైర్మన్ పదవికి ఒకే నామినేషన్ రావ డంతో మామిండ్ల జ్యోతికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆర్డీవో జయచంద్రారెడ్డి ప్రకటిం చారు. అనంతరం మామిండ్ల జ్యోతీకృష్ణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయిజుద్దీన్, మేనేజర్ రఘువరణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.